క్లుప్తంగా

వడగాడ్పులతో ఉక్కిరిబిక్కిరి

గుమ్మలక్ష్మీపురం: ఎండలు, వడగాడ్పుల తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు పతాక స్థాయికి చేరుతుండటం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. గుమ్మలక్ష్మీపురం మండలంలో బుధవారం పగటి ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేశాయి. 42 డిగ్రీలు దాటడడంతో పాటు వడగాల్పులు వీయడంతో ప్రయాణికులతో పాటు ఇళ్ల వద్ద ఉన్న వారు సైతం బెంబేలెత్తిపోయారు.

గడ్డివాములు దగ్ధం



దగ్ధవుతున్న గడ్డివాములు

వీరఘట్టం: మండలం కేంద్రంలోని దుర్గగుడి సమీపంలో ఉన్న ఐదెకరాల గడ్డివాములు మంగళవారం అర్ధరాత్రి దగ్ధమయ్యాయి. పరిమిరి మాళీకి చెందిన ఈ గడ్డి కుప్పలకు ఎవరో గిట్టని వారు నిప్పు పెట్టి ఉంటారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. పాలకొండ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు.

కళావతి గెలుపే లక్ష్యం



దూసి తమ్మయ్య వీధిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరఘట్టం: పాలకొండ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి గెలుపే తమ లక్ష్యమని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకురాలు దూసి జానకమ్మ అన్నారు. వీరఘట్టం కస్పా వీధిలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి కళావతిని, ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణిని గెలిపించాలని కోరారు. ఆమెతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమయం వృథా చేయొద్దు

పాలకొండ రూరల్: ప్రస్తుత వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయం వృథా చేయకుండా గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక శాఖా గ్రంథాలయం ఇన్‌చార్జి బబ్బూరి గణేష్‌బాబు అన్నారు. శాఖా గ్రంథాలయంలో బుధవారం ప్రత్యేక వేసవి శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయర మాట్లాడుతూ ఏటా మాదిరి వేసవి తరగతులు గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజ్ఞానం, వినోదంతో పాటు ఆటపాటలు, పోటీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలో ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

ప్రజాసేవతోనే సంతృప్తి

గరుగుబిల్లి: తోటపల్లిలోని జట్టు ట్రస్టు కార్యాలయంలో 27వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం జట్టు ట్రస్టీ డా.డి.పారినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు, రైతులు, నిరుపేదలు ఆర్థిక స్వావలంబన కోసం జట్టు ట్రస్టు అనేక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. మహిళా సంఘాలు ఏర్పాటు, పొదుపులు చేయడం, వీటీడీఏల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో చైతన్యం తీసుకురావడానికి కృషిచేయడం జరిగిందన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, పలువురు రచయితలు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు సక్రమంగా అందించాలి

పాలకొండ రూరల్: సామాజిక పింఛన్ల బట్వాడా సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ అన్నారు. అంపిలి సచివాలయాన్ని బుధవారం సందర్శించిన ఆయన అక్కడి రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుబాట్లో ఉంటూ, ప్రస్తుత వేసవిలో మెరుగైన సేవలు అందించాలన్నారు. పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. మండల పరిధిలో మొత్తం 7,202 పింఛను లబ్ధిదారులుండగా 5400 మంది బ్యాంక్ ఖాతాలకు డీబీటీ విధానంలో నగదు అందించటం జరిగిందని సిబ్బంది తెలిపారు. మిగిలిన 1802 పింఛన్లకు సంబంధించి సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తునట్లు ఎంపీడీఓ దృష్టికి సిబ్బంది తీసుకువెళ్లారు. శతశాతం బట్వాడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారి స్పష్టం చేశారు.

‘తిత్లీ’ మాటున టీడీపీ దోపిడీ

- తుఫాన్ నష్ట పరిహారం మింగేసిన టీడీపీ నేతలు
- జగనన్న పాలనలో నేరుగా రైతుల ఖాతాల్లోకి పంట నష్ట పరిహారం



వీరఘట్టంలో తిత్లీ తుఫాన్ బాధితుల లిస్టులో రైతుల పేర్లు లేకపోవడంతో మీకో దండం అంటూ టీడీపీ నాయకులను నిలదీస్తున్న రైతులు(ఫైల్)

వీరఘట్టం: టీడీపీ పాలన దోపిడీకి చిరునామా అని చెప్పడానికి 2018 అక్టోబరులో సంభవించిన తిత్లీ తుఫాన్‌ను ఒక ఉదాహరణగా చెప్పొచ్చు. తుఫాన్‌తో పంట నష్టపోయిన రైతులను దగా చేసి టీడీపీ నాయకులు నష్ట పరిహారాన్ని మింగేశారు. తిత్లీ పంట నష్ట పరిహారం చెల్లించకుండా కౌలు రైతులను నిలువునా ముంచేశారు. వీరఘట్టం మేజరు పంచాయతీలో 70 మంది కౌలు రైతుల పొలాలు నీట మునిగి పంట నష్టపోతే వారి బదులు టీడీపీ నాయకులు తమ పేర్లు నమోదు చేసుకొని సుమారు రూ.80లక్షల పంట నష్ట పరిహారాన్ని బొక్కేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 2022 – 23 ఖరీఫ్ సీజన్‌లో ఈదురు గాలులకు వీరఘట్టం మండలంలోని కంబర, చిట్టపులివలస, నడిమికెల్ల, నడుకూరు, వీరఘట్టం, కడకెల్ల తదితర ప్రాంతాల్లో సుమారు 810 ఎకరాల్లో అరటి పంటకు నష్టం కలిగి సుమారు 170 మంది రైతులకు పంట నష్టం సంభవించింది. స్పందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు ఈ – క్రాప్ ఆధారంగా పంట నష్టం అంచనా వేసి సుమారు రూ.2.02 కోట్లను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశారు. ఇలా రైతుకు అన్ని విధాల అండగా నిలిచిన జగన్ రైతుల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు.

టీడీపీ పాలన అంతా దోపిడీమయం

2018లో సంభవించిన తిత్లీ తుఫాన్ ధాటికి పంటలు పూర్తిగా నష్టపోయి రోడ్డున పడిన రైతులపై టీడీపీ నాయకులు రాజకీయ వివక్ష చూపి అర్హులైన రైతుల పేర్లు జాబితాల నుండి తప్పించేసి పరిహారం రాకుండా చేశారు. వీరఘట్టం మండలం నర్శిపురంలో 30 మంది రైతులకు చెందిన 65 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగినట్టు అధికారులు గుర్తించారు. వీరిలో 18 మంది బినామీ పేర్లు నమోదు చేసి అర్హులైన రైతులను విస్మరించారు. ఆ రైతులు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు కావడంతో పంట నష్టం వివరాలు నమోదు చేయనీయకుండా రాజకీయ వివక్ష చూపించి టీడీపీ నాయకులు రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. దీంతో పెద్ద ఎత్తున రైతులు అప్పట్లో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి టీడీపీ నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. మండలంలోని విక్రమపురం, కంబర, నడుకూరు గ్రామాల్లో కూడా బినామీల పేర్లు నమోదు చేసి తిత్లీ తుఫాన్ పరిహారాన్ని ఈ గ్రామాల్లో సుమారు రూ.1.80 కోట్లు టీడీపీ నాయకులు కాజేశారు.

నిరంకుశంగా వ్యవహరించారు



తిత్లీ తుఫాన్‌కు పంట నష్టపోయిన బాధిత రైతులు వైఎస్సార్‌సీపీకి చెందిన వారనే నెపంతో కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. టీడీపీ నాయకులు సూచించిన వారికి మాత్రమే పరిహారం వచ్చేలా చేశారు. మళ్లీ ఇప్పుడు తప్పుడు హామీలతో మోసగించేందుకు వస్తున్న చంద్రబాబునాయుడును ఎవరూ నమ్మే స్థితిలో లేరు. – **కర్రి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు, రైతు, సంత-నర్శిపురం, వీరఘట్టం**

మూడున్నర ఎకరాల్లో..



మూడున్నర ఎకరాల్లో కౌలుకు సాగు చేశాను. 2018లో వచ్చిన తిత్లీ తుఫాన్‌లో పంట మొత్తం నీట మునిగింది. అధికారులకు చెప్పాను. ఇదిగో అదిగో అన్నారు. తీరా చూస్తే జాబితాలో నా పేరే లేకుండా చేశారు. విత్తనాల కొనడం నుండి నాట్లు వేసే వరకు అప్పు చేసి మదుపులు పెట్టాం. తుఫాన్ ధాటికి పంట మొత్తం పోయింది. టీడీపీ నాయకులు మాత్రం వారికి నచ్చిన వాళ్ల పేర్లు రాసుకున్నారు. చివరకు నాకు చిల్లిగవ్వ కూడా పరిహారం ఇవ్వలేదు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించిన జగనన్నకే మా మద్దతు.

– **మురాల చిన్న, కౌలు రైతు, వీరఘట్టం**



వీరఘట్టం గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న రైతులు(ఫైల్)

జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిద్దాం

- ఏజెన్సీలో ఎమ్మెల్యే కళావతి ప్రచారం



దీసరిగూడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిద్దామని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని మండ, జొనగ, నారాయణగూడ, సరిహద్దుగూడ, దీసరిగూడ, చీపురుగూడ, ఎగువదరబ, బుడగరాయి, ఎగువబుడగరాయి, శిలిగాం తదితర గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం విస్తతంగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అడుగడుగునా జన నీరాజనం, జైజగన్, జైజై జగన్, ఎమ్మెల్యే కళావతి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సంక్షేమాన్ని కోరే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నన్ను హ్యాట్రిక్ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే జగనన్న సచివాలయం, వలంటీర్ వ్యవస్థతో సేవలు అందిస్తుంటే వలంటీర్ల ద్వారా ప్రజలకు మేలు కలగడాన్ని జీర్ణించుకోలేక టీడీపీ అధినేత చంద్రబాబు ఆయన అనుచరులు పలువురి చేత ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వారి సేవలను నిలిపివేయించారన్నారు. రాష్ట్రంలో అవ్వాతాత, వితంతు, దివ్యాంగుల గోడు చంద్రబాబుకు తగలక మానదన్నారు. రెండు నెలలుగా పింఛన్‌ల కోసం లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కాగానే వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్‌లు అందిస్తారన్నారు. 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబు అమలు కాని హామీలతో మేనిఫెస్టో రూపొందించి ప్రకటించారని అవేవి అమలు కావన్నారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. గిరిజన సంక్షేమానికి కూడా పెద్దపీట వేశారన్నారు. గ్రామాలకు రహదారులు, మంచినీటి సౌకర్యం, వరద గోడలు వంటివి నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, ఏఎంసీ చైర్మెన్ హెచ్.మోహన్‌రావు, వైస్ ఎంపీపీ కె.సరస్వతి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్.లక్ష్మి, సర్పంచ్‌లు ఎస్.గణేష్, ఎస్.సిమ్మయ్య, చెంచయ్య, రవణమ్మ, ఎ.కళావతి, హెచ్.ఆదిలక్ష్మి, విజయకుమారి, ఎంపీటీసీ హరిబాబు, చంద్రశేఖర్, పగడాలమ్మ, గణేష్, మంగయ్య, పార్టీ నాయకులు ఎస్.సాయికుమార్, ఎస్.రాము, ఎన్.సోమయ్య, ఎన్.కాంతారావు, ఎన్.అబ్బాస్, ఎస్.రమేష్, సింహాచలం, నాగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



శివినిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి తనూజారాణి, చిత్రంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

- ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, ఎంపీ అభ్యర్థి తనూజారాణి

కొమరాడ: రానున్న ఎన్నికల్లో ప్రజా సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని రాజ్యలక్ష్మీపురం, కుమ్మరిగుంట, కళ్లికోట, శివిని గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పుష్పశ్రీవాణికి మహిళలు పూలమాలలు వేసి హారతులతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల వారికి మంచి చేయడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అజెండా అని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసి ఇప్పుడు ఎన్నికలు రావడంతో బూటకపు హామీలతో మరోసారి చంద్రబాబు ప్రజల మధ్యకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మీకు మంచి జరిగిందని అనిపిస్తే ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా తనూజా రాణికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి తనూజారాణి మాట్లాడుతూ నవరత్న పథకాలతో ప్రతీ గడపలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతోషాలు నింపారని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచారన్నారు. మహిళల అభ్యున్నతికి వారి ఆత్మగౌరవాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధనరావు, ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి, వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, నాయకులు కొలింగ మల్లేశ్వరరావు, శెట్టి మధుసూదనరావు, జిల్లా సచివాలయం కన్వీనర్ వీటీ సూర్యనారాయణ థాత్రాజ్ తదితరులు ఉన్నారు.

పోరాటాలతోనే కార్మిక హక్కులకు రక్షణ



పాలకొండ: మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు



గుమ్మలక్ష్మీపురం గిరిజన సంఘం కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకొండ/రూరల్: కార్మికుల హక్కులు కాపాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు అన్నారు. మేడే సందర్భంగా బుధవారం పట్టణంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా కార్మిక జెండా ఎగుర వేసి నినాదాలు చేశారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మానవహారం నిర్వహించారు. ఆటో స్టాండ్, రైస్ మిల్లుల వద్ద, గొట్టమంగళాపురం, తంపటాపల్లి ప్రాంతాల్లో కార్మిక జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఐకమత్య పోరాటాలు చేయక తప్పదని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, రైస్ మిల్లు కార్మికులు, మున్సిపల్ కార్మికులు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే..

గుమ్మలక్ష్మీపురం: మండలంలో మే డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘం కార్యాలయం వద్ద ఏపీ గిరిజన సంఘం, సీపీఎం, సీఐటీయూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కె.సుబ్బరామమ్మ, సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ, కోలక అవినాష్, కె.గౌరీశ్వరరావు పాల్గొన్నారు.

సీతంపేటలో..

సీతంపేట: స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బుధవారం మే డేను పురస్కరించుకుని కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.కాంతారావు, ఎ.భాస్కరరావు, ఎం.తిరుపతిరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి అమరులైన కార్మికులకు నివాళులర్పించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీవీ రమణ, రైతు సంఘ నాయకులు కె.రవీంద్ర, ఆర్.సూర్యనారాయణతో పాటు రైస్‌మిల్ వర్కర్ల యూనియన్ నాయకులు బాబురావు, సింహచలం తదితరులు పాల్గొన్నారు.

నేడు కడగండిలో కళావతి ప్రచారం

సీతంపేట: పలు గ్రామాల్లో పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి గురువారం ప్రచారం చేయనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.సుమిత్రారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కడగండితో పాటు చిన్నవంగర, గజిలి, చాకలిగూడ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారన్నారు.

నేడు పుష్పశ్రీవాణి ప్రచారం

జియ్యమ్మవలస: శిఖబడి, తాళ్లదుమ్మ, పెదమేరంగి, కన్నపుదొరవలస, బిత్రపాడు గ్రామాలలో కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి గురువారం సుడిగాలి ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జీడితోట దగ్ధం

జియ్యమ్మవలస: మండలంలోని రావాడ గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో సుమారు నాలుగు ఎకరాల జీడితోట దగ్ధమైంది. కాలిపోతున్న జీడితోటను గమనించిన గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను అదుపుచేశారు. చినమేరంగి గ్రామానికి చెందిన మీసాల బుల్లిబాబు 2 ఎకరాలు, రావాడకు చెందిన ఎం.పారమ్మ ఎకరా, దత్తి శ్రీనివాసరావుకు చెందిన ఎకరా కాలిపోయినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ



సీతంపేట: ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న గ్రామ కార్యదర్శి పాపారావు

సీతంపేట: ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు ఇచ్చే కార్యక్రమాన్ని అధికారులు వేగవంతం చేశారు. దీనిలో భాగంగా బుధవారం సీతంపేట మండలంలోని కుడ్డపల్లి గ్రామ సచివాలయ పరిధిలో పులిగుమ్మి, అమ్మచెరువు తదితర గ్రామాల్లో గ్రామ కార్యదర్శి పాపారావు ఆధ్వర్యంలో ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందజేశారు.

భామినిలో...

భామిని: ఎన్నికలకు సంబంధించి ఓటరు స్లిప్పుల పంపిణీ జోరుగా సాగుతోంది. మండలంలోని 44 మంది బీఎల్‌ఓల పరిధిలో ఓటరు స్లిప్పులు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేస్తున్నారు. వీటి పంపిణీ వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు ఎన్నికల సిబ్బంది కృషి చేస్తున్నారు.

పాలకొండలో..

పాలకొండ: ఓటరు స్లిప్పుల పంపిణీని అధికారులు ముమ్మరం చేశారు. మండలంలోని కొండాపురం, అంపిలి, వెలగవాడ, సింగన్నవలస తదితర గ్రామాల్లో బీఎల్‌ఓలు ఓటర్లకు స్లిప్పులు అందించారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు సంబంధించి ఒక ఓటరుకు రెండు స్లిప్పులు అందిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని తహసీల్దార్ వరహాలు తెలిపారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

సీతంపేట: పాలకొండ నియోజకవర్గంలో పోలింగ్ విధులు నిర్వహించేందుకు వేరే నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం, ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ పాఠశాలలో బుధవారం శిక్షణ ఇచ్చారు. వీరికి మాస్టర్ ట్రైనీలు ఈవీఎం, యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ విధానం, నివేదికలు సమర్పించే వివిధ ఫారంల గూర్చి శిక్షణ ఇచ్చారు. ప్రిసైడింగ్ అధికారులు అడిగిన పలు సందేహాలను మాస్టర్ ట్రైనీలు నివృత్తి చేశారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



స్ట్రాంగ్ రూమ్ వద్ద రికార్డులను పరిశీలిస్తున్న ఎన్నికల పోలీసు అబ్జర్వర్ ముస్తాఫా నజీర్

కురుపాం: మండల కేంద్రంలోని పోస్టుమెట్రిక్ వసతిగృహంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను, మూలిగూడ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్ గేట్‌ను ఎన్నికల పోలీసు అబ్జర్వర్ ముస్తాఫా నజీర్ (ఐపీఎస్) బుధవారం పరిశీలించారు. మొదటిగా స్ట్రాంగ్ రూమ్‌లను, అక్కడ ఏ మేరకు భద్రత ఉంటుంది, ఎంత మంది సిబ్బంది అందుబాటులో ఉంటున్నది, రికార్డులను పరిశీలించారు .అనంతరం మూలిగూడ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌గేట్‌ను పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆయన వెంట ఎల్విన్‌పేట సీఐ సత్యనారాయణ, చిన్నమేరంగి సీఐ బి.మంగరాజు, ఎస్.ఐలు షణ్ముఖరావు, చిన్నంనాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

భామిని: వేసవి తీవ్రత పెరిగి తాగునీటి అవసరాలు పెరుగుతున్నందున తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ తోట శాంతికుమారి, ప్రత్యేకాహ్వానితులు తోట సింహాచలం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యూఎస్ స్టిబంది అందుబాటులో ఉండాలన్నారు. చేతి బోర్లు మరమ్మతులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బోర్ల విడి భాగాలు కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేకాహ్వానితులు కొవ్వాడ చిరంజీవులు, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మజ్జి మోహన్‌బాబు మాట్లాడుతూ ఉపాధి వేతనదారుల పనులకు ఆటంకం లేకుండా వర్క్ డిమాండ్‌లు సిద్ధంగా ఉంచాలని, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది చొరవ చూపాలన్నారు. సమావేశంలో టీపీఆర్‌డీ జి.కృష్ణారావు, సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సింహాచలం

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th september, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and address of candidate : PAMULA PUSHPA SREEVANI D/o. Late Narayana Murthy, CHINAMERNGI VILLAGE, JIYYAMMAVALASA MANDAL, PARVATHIPURAM MANYAM DISTRICT, ANDHRA PRADESH

Name of Political party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)

(Independent candidates should write "Independent" here)

Name of Election : ANDHRA PRADESH ASSEMBLY ELECTION 2024

Name of Constituency : 11, KURUPAM CONSTITUENCY

I **PAMULA PUSHPA SREEVANI** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	SPECIAL COURT FOR MLA'S AND MP'S VIJAYAWADA, ANDHRA PRADESH	CC NO. 29/2018 17-06-2016	PENDING	SEC 143, 145, 241, R/W 149 IPC, ALLEGATION OF NUISENCE CASE UNDER AP NUISENCE ACT 1989
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of. offence(s) & punishment imposed		Maximum Punishment imposed
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituency.

Sd/- PAMULA PUSHPA SREEVANI,
KURUPAM CONSTITUENCY